# 13. భారత రాజ్యాంగం

1. భారత రాజ్యాంగ సభ అధ్యక్షుడు?

ఎ) నెహ్రూ　బి) బాబు రాజేంద్రప్రసాద్

సి) రాధాకృష్ణన్　డి) గాంధీ

2. రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రాథమిక హక్కులెన్ని?

ఎ) 6　బి) 7　సి) 8　డి) 9

3. ప్రాథమిక హక్కుల్లో మొదటిది?

ఎ) స్వాతంత్ర్యపు హక్కు　బి) విద్యా, సాంస్కృతిక హక్కు

సి) సమానత్వపు హక్కు　డి) రాజ్యాంగ పరిహార హక్కు

4. సమాచార హక్కు చట్టం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) అక్టోబర్ 2, 2005　బి) అక్టోబర్ 12, 2005

సి) సెప్టెంబర్ 5, 2005　డి) సెప్టెంబర్ 12, 2005

5. సమాచార హక్కు చట్టం ప్రకారం వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు సంబంధించిన సమస్య అయితే ఆ సమాచారాన్ని దరఖాస్తుదారుకు ఎంత కాలం లోపులో ఇవ్వాలి?

ఎ) 24 గంటలు　బి) 48 గంటలు　సి) 72 గంటలు　డి) 36 గంటలు

6. ఆదేశిక సూత్రాలను మన రాజ్యాంగంలో ఎన్నో భాగంలో పొందుపర్చారు?

ఎ) 2వ　బి) 3వ　సి) 4వ　డి) 5వ

7. గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయాలని మన రాజ్యాంగంలోని ఏ విభాగంలో నిర్దేశించారు?

ఎ) ప్రవేశిక　బి) ప్రాథమిక హక్కులు

సి) ప్రాథమిక విధులు　డి) ఆదేశికసూత్రాలు

8. మన రాజ్యాంగం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) జనవరి 26, 1950　బి) నవంబర్ 26, 1950

సి) ఆగస్ట్ 15, 1947　డి) ఆగస్ట్ 26, 1950

9. సమాచార హక్కు చట్టానికి సంబంధించి కేంద్ర సమాచార కమిషనర్‌ను నియమించేవారు?

(టెట్–జూలై, 2011)

ఎ) భారత ప్రధానమంత్రి　బి) పార్లమెంట్ నందలి మెజార్టీ పార్టీ సభ్యులు

సి) భారత రాష్ట్రపతి　డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

10. 'సామ్యవాదం' లక్ష్యం?

ఎ) పరిపాలనా విషయాల్లో ఏ మత ప్రమేయం లేకుండా చేయడం

బి) ఎన్నుకోబడే అధ్యక్షుడిచే పరిపాలనా నిర్వహించడం

సి) భిన్నత్వంలో ఏకత్వం నెలకొల్పడం

డి) దేశ ఆర్థిక వనరులను సమాజ ప్రయోజనాలకు వినియోగించడం

11. రాజ్యసభ అధ్యక్షుడు?

ఎ) రాష్ట్రపతి | బి) ఉపరాష్ట్రపతి

సి) లోక్‌సభ స్పీకర్ | డి) రాజ్యసభ డిప్యూటి చైర్మన్

12. 'శాసనాలు' ఎవరు చేస్తారు?

ఎ) రాష్ట్రపతి | బి) కేంద్ర మంత్రిమండలి

సి) పార్లమెంట్ | డి) ప్రధానమంత్రి

13. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద, లౌకిక' అనే పదాలను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?

ఎ) 42వ  బి) 44వ  సి) 46వ  డి) 48వ

14. మన రాజ్యాంగ సభ మొదటి సమావేశం ఏ రోజున జరిగింది?

ఎ) ఆగస్ట్ 14, 1947 | బి) డిసెంబర్ 9, 1946

సి) జూన్ 10, 1946 | డి) ఆగస్ట్, 16 1947

15. రాజ్యాంగం అమల్లోకి వచ్చినపుడు దానిలో ఎన్ని నిబంధనలు, అనుబంధాలు ఉన్నాయి?

ఎ) 385, 10  బి) 395, 10  సి) 385, 8  డి) 395, 8

16. భారత రాజ్యాంగ రచనకు ఎంత కాలం పట్టింది?

ఎ) 2 సంవత్సరాల 10 నెలల 8 రోజులు

బి) 2 సంవత్సరాల 11 నెలల 10 రోజులు

సి) 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు

డి) 2 సంవత్సరాల 10 నెలల 18 రోజులు

17. 42వ రాజ్యాంగ సవరణను ఏ సంవత్సరంలో చేశారు?

ఎ) 1972  బి) 1974  సి) 1976  డి) 1978

18. భారత రాజ్యాంగ అధిపతి?

ఎ) రాష్ట్రపతి | బి) ప్రధానమంత్రి

సి) పార్లమెంట్ | డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

19. సమాచారహక్కు చట్టం–2005 ఏ రాష్ట్రానికి వర్తించదు?

ఎ) సిక్కిం  బి) ఢిల్లీ  సి) జమ్మూకాశ్మీర్  డి) మణిపూర్

20. కోరిన సమాచారాన్ని పొందడానికి దరఖాస్తు అందిన తేదీ నుంచి గడువు?

ఎ) 25 రోజులు  బి) 30 రోజులు  సి) 40 రోజులు  డి) 45 రోజులు

21. సమాచారహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తే ప్రజా సమాచార అధికారికి ఎలాంటి శిక్ష వేస్తారు?

ఎ) రోజుకి ₹250ల చొప్పున 25000 వరకు

బి) నెలకు 25 వేలు

సి) రోజుకి ₹100ల చొప్పున గరిష్ఠంగా 50 వేల వరకు

డి) గరిష్ఠంగా 50 వేలు

22. రాష్ట్ర సమాచార కమిషనర్‌ను నియమించేవారు?

ఎ) గవర్నర్ బి) రాష్ట్రపతి సి) ముఖ్యమంత్రి డి) ప్రధానమంత్రి

23. కేంద్ర సమాచార కమిషనర్ పదవీ కాలం?

ఎ) 2 సంవత్సరాలు బి) 3 సంవత్సరాలు

సి) 4 సంవత్సరాలు డి) 5 సంవత్సరాలు

24. సమాచారచట్టం అమలు తీరుపై కేంద్ర సమాచార కమిషన్ ఎవరికి తన వార్షిక నివేదికను సమర్పిస్తుంది?

ఎ) సుప్రీంకోర్టుకు బి) కేంద్ర ప్రభుత్వానికి

సి) పార్లమెంట్‌కు డి) కేంద్ర కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్‌కు

SAKSHI

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) బి | 2) ఎ | 3) సి | 4) బి | 5) బి | 6) సి | 7) డి | 8) ఎ | 9) సి | 10) డి |
| 11) బి | 12) సి | 13) ఎ | 14) బి | 15) డి | 16) సి | 17) సి | 18) ఎ | 19) సి | 20) బి |
| 21) ఎ | 22) ఎ | 23) డి | 24) బి | | | | | | |